విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 11, మార్చి 2023

ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయండి

▸ టీడీపీ మద్దతు కోరిన సీపీఐ నాయకులు

విశాలాంధ్ర - బనగానపల్లి : రాయలసీమ పశ్చిమ టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు ఇవ్వాలని పట్టబద్రుల నియోజకవర్గ అభ్యర్థి పోతుల నాగరాజుకి రెండో ప్రాధాన్యత ఓటు ఇవ్వాలని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బిసి జనార్దన్ రెడ్డిని కోరిన సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరావు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రామాంజనేయులు, సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు పి. సుంకయ్య. శుక్రవారం సాయంత్రం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో బిసి జనార్దన్ రెడ్డిని కలిసి రాష్ట్రంలోని పలు అంశాల గురించి శాసనమండలి ఎన్నికల గురించి చర్చించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో కత్తి నరసింహారెడ్డిని ఉపాధ్యాయ నియోజకవర్గము నుండి గెలిపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్క ఉపాధ్యాయుని పైన ఉన్నదని తాను పూర్తిగా సహకరిస్తారని మొదటి ప్రాధాన్యత ఓటు వేయిస్తామని సీపీఐ రాష్ట్ర నాయకత్వానికి హామీ ఇవ్వడం జరిగింది. పట్టబదులు నియోజక వర్గంలో రెండో ప్రాధాన్యత ఓటును పోతుల నాగరాజుకి వేయిస్తామని తెలియజేశారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నాగరాముడు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ధనుంజయుడు, జిల్లా కార్యదర్శి శివయ్య, ఏఐటీయూసీ జిల్లా జిల్లా నాయకులు శివ బాలక్రిష్ణ, ఏపీజీఎస్ జిల్లా అధ్యక్షుడు కాలింగ్ గిరిరాముడు, సీపీఐ బనగానపల్లె మండల కార్యదర్శి సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆళ్లగడ్డ : రాయలసీమ పశ్చిమ ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని అలాగే పశ్చిమ రాయలసీమ పట్టబద్రుల అభ్యర్థి పోతుల నాగరాజుకు రెండో ప్రాధాన్యత ఓటు ఇవ్వాలని కోరుతూ సీపీఐ నాయకులు మాజీ మంత్రి భూమా అఖిలప్రియను కలిసి మద్దతు కోరారు. శుక్రవారం సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి రంగనాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు నాగరాముడు, తాలూకా కార్యదర్శి భాస్కర్ తదితరులు భూమా అఖిలప్రియ స్వగృహానికి చేరుకొని మద్దతు కోరారు.. ఈ సందర్భంగా మాజీ మంత్రి భూమా అఖిలప్రియ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో కత్తి నరసింహారెడ్డిని ఉపాధ్యాయ నియోజకవర్గం నుంచి గెలిపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్క ఉపాధ్యాయుని పైన ఉన్నదని తాను పూర్తిగా సహకరిస్తానని, కత్తి నరసింహారెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయిస్తామని సీపీఐ రాష్ట్ర నాయకత్వానికి హామీ ఇవ్వడం జరిగింది.అలాగే పట్టబద్రుల నియోజకవర్గంలో రెండో ప్రాధాన్యత ఓటును పోతుల నాగరాజుకు వేయిస్తామన్నారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి

విశాలాంధ్ర - పాములపాడు : మండల కేంద్రమైన పాములపాడు లో సావిత్రిబాయి పూలే 126వ వర్ధంతి కార్యక్రమాన్ని ప్రజా సంఘాల నాయకులైన బహుజన సమాజ్ పార్టీ నందికొట్కూరు అసెంబ్లీ ఇంచార్జ్ స్వాములు, బీసీ సంఘం నాయకులు మురళి, మాల మహానాడు నాయకులు అబ్రహం, సేవా భారతి అధ్యక్షులు ఎస్. షర్ఫుద్దీన్ అలి తదితరులు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు, మీరు సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జనవరి 3 1831 సంవత్సరమున మహారాష్ట్రలోని సతారా జిల్లాలోని నాయిగాం అనే చిన్న గ్రామంలో జన్మించారు, సావిత్రిబాయి పూలే భారతదేశపు మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా దేశంలోనే మొదటి మహిళా పాఠశాలలను స్థాపించి మొదటి సారిగా అంటరాని బహుజన స్త్రీలకు సదువు నేర్పిన గొప్ప అభ్యుదవాది అని దేశ సాంఘిక సంస్కరణలో ముఖ్య మైన వ్యక్తులలో ఒకరు మహిళా సాధికారతకు నిలువెత్తు రూపమన్నారు. ఆమె మరణించి నేటికీ 126సంవత్స రాలైన అయినా సందర్భంగా ఆమెకు ఘనంగా నివాళులు అర్పించారు. బిసి విద్యార్థి నాయకులు పాలుట్ల రమణ ,ఎడిటర్ జలీల్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి

స్వామన్న, అడ్వకేట్ బతుకు లయ్య,సురేష్, రాయచూర్ మహిళా సంఘం నాయకురాలు బసమ్మ తదితర ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

అణగారిన వర్గాల ఆశాజ్యోతి సావిత్రి బాయి పూలె

విశాలాంధ్ర - చాగలమర్రి : అణగారిన వర్గాల ఆశాజ్యోతి సావిత్రి బాయి పూలె అని ఆళ్ళగడ్డ నియోజకవర్గ ఏఐటియూసి అంగన్ వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ కన్వీనర్ చంద్రకళ పేర్కొన్నారు.చాగలమర్రి పట్టణం లోని 17వ అంగన్వాడీ కేంద్రంలో సావిత్రి బాయి పూలె వర్ధంతి ఘనంగా నిర్వహించారు. అంగన్వాడీ కార్యకర్త చంద్రకళ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మహిళల కోసం ఆమె చేసిన సేవలను కొనియాడారు.

ఓటర్ కార్డుకు ఆధార్ అనుసంధానం తప్పనిసరి

విశాలాంధ్ర - ఉయ్యాలవాడ : ఓటర్ కార్డుకు ఆధార్ అనుసంధానం చేసుకునేలా ఓటర్లకు అవగాహన కల్పించవలసిన బాధ్యత మనందరిపై ఉందని తహశీల్దార్ రవికుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో వీఆర్వోలతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలో 22789 ఓటర్లు ఉండగా ఇప్పటి వరకు 17154 మంది ఓటర్లు ఆధార్ కార్డులు అనుసంధానం చేసుకున్నారు. మిగిలిన 5,556 మంది ఓటర్లు 30వ తేదీలోగా అనుసంధానం చేసుకునేలా వీఆర్వోలు క్షేత్రస్థాయికి వెళ్లి తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ తులసికృష్ణ, ఆర్ఐ సత్తార్, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు వృత్తి విద్యా నైపుణ్యాలను పెంచుకోవాలి

విశాలాంధ్ర - డోన్ రూరల్ : విద్యార్థులు వృత్తి విద్య కోర్సులను నేర్చుకొని జీవితంలో స్థిరపడాలని ప్రభుత్వ ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ రాయపు రెడ్డి అన్నారు.స్థానిక ఐటిఐలో శుక్రవారం రోజు ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఐటిఐ కోర్సులను పూర్తి చేసిన విద్యార్థులకు పలు ప్రైవేట్ కంపెనీలు మంచి అవకాశాలను కల్పిస్తున్నాయని అన్నారు. ప్రస్తుతం ఐటిఐ నందు 10 ట్రేడ్ ల యందు ఒక సంవత్సరం రెండు సంవత్సరాల కోర్సులను అందిస్తున్నట్లు తెలిపారు. అంతే కాకుండా ప్రధానమంత్రి కౌశల్ వికాస్ వయోజన ద్వారా 10వ తరగతి పాస్ మరియు ఫెయిల్ అయిన వారికి కూడా మూడు నెలలు వివిధ రకాల కోర్సుల యందు శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లను అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కోర్సులను మార్చి 15నుండి జూన్ 15 వరకు నిర్వహించనున్నట్లు రాయపు రెడ్డి తెలిపారు ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

రోడ్డు ప్రమాదాల పై తస్మాత్ జాగ్రత్త

విశాలాంధ్ర - బేతంచెర్ల రూరల్ : మండలంలో నిత్యం జరుగుతున్న రోడ్డు ప్రమాదాల పై సీఐ ఆందోళన వ్యక్తం చేశారు. గడిచిన మూడేళ్ళ కాలంలో 58 రోడ్డు ప్రమాదాల కేసుల్లో 47మంది మరణించగా,32మంది గాయాలపాలై అవిటివారిగా జీవచ్ఛంలా బతుకుతున్నారని శుక్రవారం పోలీస్ కార్యాలయంలో జరిగిన పత్రికా విలేకర్ల సమావేశంలో తెలిపారు. ప్రమాదాలు అధిక సంఖ్యలో బేతంచెర్ల-డోన్ రహదారి లో జరుగుతున్నాయని, ప్రమాదాలకు కారణం రోడ్డు సరైన రీతిలో ఉండక పోవడంతో ఒకటైతే, వాహన దారులు మద్యం సేవించి, అధిక వేగంతో,నిర్లక్ష్యం చోదన చేయడం మరో కారణం. ప్రమాదాలపై ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రమాదాలను నివారించాలన్న సదుద్దేశ్యంతో ఈ మధ్యనే డ్రంక్ అండ్ డ్రైవ్లో 170కేసులు,బహిరంగంగా మద్యం సేవించే వారిని దాదాపుగా 200మందిని కేసులు నమోదు చేశామన్నారు. చిన్న పిల్లలకు ద్విచక్ర వాహనాలు ఇవ్వకుండా, నిర్ణీత వేగంతో మద్యం సేవించకుండ వాహనాలు నడిపితే రోడ్డుప్రమాదాలను నివారించవచ్చ న్నారు. ప్రజలు కూడా ప్రమాదాల పై అవగాహన ఉంటే ఇది సాధ్య పడుతుం దని ఆశాభావం వ్యక్తం చేశారు. సిబ్బంది గురుబాబు, శ్రీకాంత్, మహేష్, తిరుమలయ్య, మధు మహేష్, పాల్గొన్నారు.

ఆశాలకు ప్రతినెల వేతనం ఒకటేసారి ఇవ్వాలి

విశాలాంధ్ర ఆత్మకూరు టౌన్: ఆశాలకు ప్రతినెల గౌరవ వేతనం మొత్తం ఒకటేసారి ఇవ్వాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని సిఐటి యు పట్టణ కార్యదర్శి రామ్ నాయక్, ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు భారతి, సులోచన, జానకిలు అన్నారు. శుక్రవారం పట్టణంలోని అర్బన్ హెల్త్ కేంద్రంలో వైద్య అధికారికి ఆశా కార్యకర్తలు వినతిపత్రం అందజేయడం జరిగింది. మాట్లాడుతూ ఆశా కార్యకర్తలకు ఉద్యోగ భద్రత కల్పించాలని, రాజకీయ వేధింపులు ఆపాలన్నారు. ఆశా కార్యకర్తలు ప్రభుత్వానికి ప్రజలకు నిత్యం సేవలు అందిస్తున్నామని, మాకు ఇచ్చిన అతి తక్కువ వేతనాలతో పెరిగిన ధరలకు అనుగుణంగా కుటుంబాలను పోషించు కోవడం కష్టంగా ఉందన్నారు. ప్రభుత్వం చెల్లించే రూ.10వేలలో నెలకు రూ.3 వేలు విధి నిర్వహణ సమయంలో ఖర్చు చేయాల్సి వస్తుందన్నారు. టీఏ, డిఏ చెల్లించడం లేదు. ఆశాలకు పని భారం ఎక్కువైంది. సమయం, సెలవులు లేవు ఆశా కార్యకర్తలు అనారోగ్యాలకు గురవుతున్నారన్నారు. చనిపోయిన ఆశాలకు ఎక్స్ గ్రేసియా చెల్లించడం లేదన్నారు. ఆశాలతో వ్యాక్సిన్ బాక్సులు తెప్పించరా దన్నారు. ఎన్సిడి, సిడి సర్వేలు ఆశాలతో చేయించరాదన్నారు. 104 సిబ్బందికి భోజనం ఏర్పాటు చేయాలని ఆశాలకు చెప్పకూడదన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు సామ్మక్క, వరలక్ష్మి, రవణమ్మ, శారద, సత్యమ్మ, గౌరి, సుజాత, చెన్నమ్మ, శాంతి, తదితరులు పాల్గొన్నారు.

గాలికుంటు వ్యాధి టీకాలు

విశాలాంధ్ర -అవుకు : పశువులలో వచ్చే గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు అందుబాటులో ఉన్నాయి అని పశు వైద్యాధికారి డాక్టర్ భారతీదేవి అన్నారు. శుక్రవారం అవుకు పట్టణంలోని పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలను వేశారు. ఈ సందర్భంగా డాక్టర్ భారతి దేవి మాట్లాడుతూ రైతులు గాలి కుంటూ వ్యాధి పట్ల జాగ్రత్తగా ఉండాలని ఈ వ్యాధి సోకిన పశువులలో తీవ్రమైన జ్వరం, కొద్దిపాటి ఎండకు కూడా రోప్పడం, చూడి పశువులు ఈసుకుపోవడం, కాలి గిట్టల మధ్య అలాగే నోటిలో పుండ్లు ఏర్పడడం జరుగుతుందని అన్నారు. అలాగే ఎద్దులలో కూడా పని సామర్థ్యం తగ్గుతుందని అన్నారు. కావున వ్యాధి రాకుండా నివారణకై టీకాలు వేయించాలి అని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రాజేష్, రవి, హుస్సేన్‌లు పాల్గొన్నారు.

పీడీఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించండి

విశాలాంధ్ర - బనగానపల్లి : శాసన మండలి ఎన్నికల్లో పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల నియోజవర్గానికి పీడీఎఫ్ అభ్యర్థులుగా పోటీ చేస్తున్నా పోతుల నాగరాజును మరియు కత్తి నరసింహారెడ్డిని గెలిపించాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళనాగేశ్వరరావు కోరారు. శుక్రవారం బనగానపల్లె నియోజకవర్గంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కె.రామాంజనేయులు, జిల్లా సిపిఐ కార్యదర్శి రంగ నాయుడు, నంద్యాల జిల్లా ఏఐటీయుసి కార్యదర్శి సుంకయ్య, ప్రైవేటు ప్రభుత్వ పాఠశాలలో ఇంటర్ డిగ్రీ కళాశాలలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ముప్పాళ్ళ నాగేశ్వరరావు మాట్లాడుతూ నిరుద్యోగ యువత కోసం,ఉద్యోగ ఉపాధ్యాయ హక్కులు కోసం, సీపీఎస్ రద్దు కోసం, కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులర్ చేయడం కోసం, పెన్షన్ల హక్కుల పరిరక్షణ కోసం రాయలసీమ సమగ్ర అభివృద్ధి కోసం రాజ్యాంగ పరిరక్షణ కోసం నిరంతరం పరితపిస్తున్న ఉన్నత విద్యావంతుడు పోతుల నాగరాజ,కత్తి నరసింహారెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించవలసిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ బనగాన పల్లె మండల అధ్యక్షుడు సుబ్బారెడ్డి, ఏఐటీయుసి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ శివ బాలకృష్ణ, నంద్యాల జిల్లా ప్రజా నాట్యమండలి కార్యదర్శి శివయ్య, ఏఐఎస్ఎఫ్, ఏవైఎస్ఎఫ్ నంద్యాల జిల్లా కార్యదర్శి ధనుంజయుడు,నాగ రాముడు, గిరిజన సమాఖ్య అధ్యక్షుడు కాలింగ రాముడు, సీపీఐ సీనియర్ నాయకులు సంజీవులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎర్రి స్వామి, సుబ్బయ్య, హిమావులు, పెద్దయ్య, ఖాదర్ ,హుసేని, శేఖర్, శివ నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

శిరివెళ్ల : మండల పరిధిలోని పలు గ్రామాలతో పాటు శిరివెళ్ల మేజర్ పంచాయతీ గ్రామంలోకత్తి నరసింహారెడ్డి గారిని పోతుల నాగరాజు లకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి విజయాన్ని అందించాలని సీపీఐ ఆళ్లగడ్డ కార్యదర్శి కె భాస్కర్, ఇన్సాఫ్ రాష్ట్ర కార్యదర్శి అప్సర్‌లు కోరారు. ఇన్సాఫ్ రాష్ట్ర కార్యదర్శి ఆళ్లగడ్డ కార్యదర్శి భాస్కర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం ఉపాధ్యాయులను నిరుద్యోగులను మోసం చేసినట్లు తెలిపారు. డబ్బు అధికారం ఉపయోగించి ఎలాగైన గెలవాలని ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. ఇసుక పల్లె కార్యదర్శులు జి.మధు, లింగయ్య, నగమునూరు కార్యదర్శి బాలవర్ధిరాజు, అల్లా బకాష్, తదితరులు పాల్గొన్నారు.

నందికొట్కూరు : పశ్చిమ రాయలసీమ పీడీఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులైన పోతుల నాగరాజు, కత్తి నరసింహారెడ్డిలను గెలిపించి ప్రజాస్వా మ్యాన్ని కాపాడాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రఘురామమూర్తి, రమేష్ బాబులు టీచర్స్, గ్రాడ్యుయేట్స్ ను కోరారు. శుక్రవారం నందికొట్కూరు పట్టణంలోని డిగ్రీ కాలేజ్,స్కూలులోఎమ్మెల్సీ ప్రచారంనిర్వహించారు.ఏఐఎస్ఎఫ్జిల్లా నాయకులు శ్రీనివాసులు డివిజన్ నాయకులుదినేష్,వీరేంద్ర,నాగేంద్రులు పాల్గొన్నారు.

నంద్యాల : పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో పిడిఎఫ్ అభ్యర్థులు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజులకు తమ ప్రథమ ప్రాధాన్య ఓటు వేసి గెలిపించి, చట్టసభలకు పంపించాలని ఇన్సాఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ అప్సర్, ఆవాజ్ కమిటీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. మస్తాన్వలి ఉపాధ్యాయులకు పట్టభద్రులకు పిలుపునిచ్చారు. స్థానిక ఆవాజ్ కమిటీ కార్యాలయంలో ఇన్సాప్.ఆవాజ్ కమిటీ నాయకుల ముఖ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఇన్సాఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ అప్సర్, ఆవాజ్ కమిటీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ మస్తాన్ వలి, ఇన్సాఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్ బాబాఫక్రుద్దీన్, ఇన్సాఫ్ నాయకులు అస్లాంభాష తదితరులు పాల్గొన్నారు. ఇన్సాఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యస్.అప్సర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉపాధ్యాయ పట్టభద్రుల ఎన్నికలు మూడు ప్రాంతాలలో, ఐదు ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్నాయన్నారు. పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఉపాధ్యాయులు పట్టభద్రులు కాని వాళ్లను ఓట్లు నమోదు చేసి వారికి ఓటుకు వేల రూపాయలు ఇచ్చి ఓట్లను కొనుగోలు చేసి గెలవాలని ఆశతో రాయలసీమ అర్జేడి ప్రతాపరెడ్డిని రంగంలోకి దింపితే వామపక్ష విద్యార్థి సంఘ నాయకులు వారి తరిమికొట్టడం జరిగిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం గుర్తించి జరుగుతున్న ఎన్నికలలో ఓట్లు వేసే ఉపాధ్యాయులను పట్టణంలో బెదిరించకుండా ఎన్నికలను సజావుగా చేసేందుకు ప్రభుత్వ యంత్రాంగం కృషి చేయాలని, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నర్సింహారెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజులకు తమ ప్రథమ ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు.

విశాలాంధ్ర - బేతంచెర్ల రూరల్ : ఈ నెల 13వ తేదీన జరగబోయే పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీడీఎఫ్ అభ్యర్థులైన కత్తి నరసింహా రెడ్డి, పోతుల నాగరాజును మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పట్టణంలోని జ్ఞాన సరస్వతి కళాశాలలో జిల్లా కార్యదర్శి రంగ నాయుడు, మండల కార్యదర్శి యన్న భార్గవ్ అధ్యక్షతన జరిగిన ఓటర్ల అభ్యర్థన కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వర రావు ప్రసంగించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె. రామాంజనేయులు, దస్త గిరి, నాగరాజు,యన్న ఉదయ్, కోదండ రాముడు, రవీంద్ర నాయక్, రామకృష్ణ,అజాం బేగ్,వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - రుద్రవరం : అటు ఉపాధ్యాయ, ఇటు విద్యార్థి సమస్యలపైన నిత్యం పోరాడే నాయకులైన పీడీఎఫ్ అభ్యర్థులు పోతుల నాగరాజును, కత్తి నరసింహారెడ్డిలకు ఓటు వేసి గెలిపించాలని రాష్ట్ర మైనార్టీ ఇన్సాఫ్ కార్యదర్శి సయ్యద్ అన్సర్, సీపీఐ కార్యకర్తలు ఓటర్లను అభ్యర్థించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల,కస్తూరిబా పాఠశాల, మోడల్ పాఠశాలలోని పలువురు ఓటర్లను అభ్యర్థించారు. వీరి వెంట సీపీఐ నాయకులు బాల వర్ధిరాజు, లింగమయ్య, మధు, అల్లా బకాస్ పాల్గొన్నారు.

రాక్షస పాలనకు బుద్ధి చెప్పండి

విశాలాంధ్ర - నందికొట్కూరు : ఎమ్మెల్సీ ఎన్నికలలో టిడిపి, పిడిఎఫ్ అభ్యర్థులకు ఓటు వేసి రాక్షస పాలనకు బుద్ధి చెప్పాలని టిడిపి నంద్యాల పార్లమెంట్ ఇంచార్జి మాండ్ర శివానందరెడ్డి ఓటర్లను కోరారు. శుక్రవారం పట్టణంలోని గవర్నమెంట్ జూనియర్ కాలేజ్, శ్రీ వైష్ణవి డిగ్రీ కాలేజ్, విజ్ఞాన హై స్కూల్, గవర్నమెంట్ గర్ల్స్ హై స్కూల్‌లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయాల్లో ఈ ఎమ్మెల్సీఎన్నిక ఒక రాక్షస పాలన నుండి విముక్తి కల్పించే ఎన్నిక అని అన్నారు. భూమి రెడ్డి రామగోపాల్ రెడ్డి పులివెందుల వాసి అని కొన్ని సంవత్సరాలుగా వైయస్ జగన్మోహన్‌రెడ్డి నేర చరిత్రను ఎప్పటికప్పుడు ఎండ కట్టడం జరుగుతుందన్నారు. ఎలాంటి పదవి లేనప్పటికీ రాష్ట్ర భవిష్యత్తు కోసం కీలకపాత్ర పోషిస్తున్న భూమి రెడ్డి రామగోపాల్ రెడ్డికి, మరియు పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులు పోతుల నాగరాజు, నరసింహారెడ్డిలకు అందరూ కలిసి కట్టుగా ఓటు వేసి గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గుండం రమణారెడ్డి, టిడిపి మైనార్టీ నాయకులు షకీల్ అహ్మద్, కాకరవాడ చిన్న వెంకటస్వామి, జై సూర్య, మద్దిలేటి, లాయర్ జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - జూపాడుబంగ్లా : తెలుగుదేశం పార్టీ బలపరిచిన పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డికి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి,వైసీపీ ప్రభుత్వం అరాచకాలు దౌర్జన్యాలకు ఉపాధ్యాయ పట్టు భద్రులు తగిన బుద్ధి చెప్పాలని తెలుగు యువత మండలాధ్యక్షులు మందడి దొరబాబు రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం తరిగోపుల గ్రామంలోని జడ్పీ హైస్కూల్, గ్రామ సచివాలయం, పట్టభద్రుల ఇంటింటికి తిరుగుతూ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని టిడిపి సీనియర్ నాయకులు, గ్రామ మాజీ సర్పంచ్ మందడి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.బూత్ కమిటీ మెంబర్లు కోట్ల ఆదినారాయణ రెడ్డి, నాగార్జున, నాయకులు నాగార్జున రెడ్డి, శ్రీరాములు ,కాంతు ,పెద్ద చింతన్న ,చిన్నన్న, తిరుపతయ్య పాల్గొన్నారు.

పరిశుభ్రమైన నీటిని త్రాగండి

విశాలాంధ్ర - అవుకు : ప్రతి ఒక్కరూ పరిశుభ్రమైన నీటిని తాగాలని ఉప్పలపాడు పిహెచ్సి ప్రాథమిక వైద్యులు డా.వినోద్‌కుమార్, డా.యమున లు అన్నారు. మండలంలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం నందు ఎంపీడీవో ఆజం ఖాన్ అధ్యక్షతన ఉప్పలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాల, కళాశాలల ప్రధానోపాధ్యాయులతో, వైద్య సిబ్బందితో, అంగన్వాడి శాఖ వారితో జరుగు జాతీయ నులి పురుగుల నిర్మూలన దినం గురించి సమీక్ష సమావేశం శుక్రవారం నిర్వహించారు. వైద్యాధికారి జి.యమున మాట్లాడుతూ అవుకు మండలం ఉప్పలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 6183 మంది పాఠశాల విద్యార్థులు మరియు 2053 మంది పిల్లలు అంగన్వాడి కేంద్రాలలో మొత్తం 8236 మంది ఒక సంవత్సరం నుంచి 19సంవత్సరాల పిల్లలందరికీ మార్చి 14వ తేదీన రక్తహీనతను నివారించడానికి పోషకాల గ్రహీతను మెరుగుపరచడానికి ఆల్బెండజోల్ 400ఎంజీ మాత్రలను పిల్లలకు నులిపురుగుల నిర్మూలనకు వేయడం జరుగుతుందన్నారు.మండల విద్యాశాఖాధికారి శ్రీధర్‌రావు పాఠశాల ప్రధానోపాధ్యాయులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఆకుమల్ల ఎంపిహెచ్ ఈఓ బలరామిరెడ్డి,హెల్త్ సూపర్వైజర్ ఆర్‌వేణుగోపాలరాజు, ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ హెగ్డే, సుబ్రహ్మణ్యం, ఐజాక్, దానమ్మ అంగన్వాడి సూపర్వైజర్ నాగసుంకులమ్మ వివిధ పాఠశాలలప్రధానోపాధ్యా యులు, కమ్యూనిటీహెల్త్ ఆఫీసర్స్ ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర- ఉయ్యాలవాడ : ఈనెల 14వ తేదీన నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల దినోత్సవం సమిష్టిగా పనిచేసే విజయవంతం చేద్దామని ఎంపీడీవో ఉమామహేశ్వరరావు అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ప్రధానోపాధ్యాయులు, ఆరోగ్య సిబ్బందితో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. అంగన్వాడి కేంద్రాలలో సంవత్సరం పైబడిన పిల్లలకు మండలంలోని అన్ని గ్రామాల్లో పాఠశాలల్లో విద్యనభ్యసించే విద్యార్థులకు మాత్రలు మింగించాలన్నారు.ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు మాత్రలు అందజేశారు. కార్యక్రమంలో వైద్యాధికారులు రమేష్ చంద్రబాలాజీ, రాబర్ట్ కెనడీ, వెంకటసుబ్బయ్య, ప్రియాంక, శివలింగమ్మలు, హెల్త్ సూపర్వైజర్లు లక్ష్మీదేవి, కృష్ణ, మునిస్వామి, దస్తగిరిలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - చాగలమర్రి : జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని మండల వైద్యాధికారి ఇమ్రాన్ పిలుపునిచ్చారు. ఎవరైనా ఈ మాత్రలను మింగి అస్వస్థకు గురైతే వెంటనే తమ దృష్టికి తీసుకరావాలన్నారు. అనంతరం పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు మాత్రలను అందజేసారు.ఎంపీడీఓ చంద్రశేఖర్,హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటమ్మ, సూపర్ వైజర్‌లు రామచంద్రుడు,ప్రమీలమ్మ,జిల్లా పరిషత్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలల ప్రధానోపా ధ్యాయులు కొటయ్య, విజయలక్ష్మి, వైద్య సిబ్బంది మనోహర్,రాజేష్,ప్రధానోపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఎస్ఎస్ఆర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మల్లేశ్వర రెడ్డి అన్నారు. శుక్రవారం ఎస్ఎస్ఆర్ జూనియర్ కళాశాలలో ఫేర్వెల్ పార్టీ కార్యక్రమాన్ని నిర్వహించారు. మల్లేశ్వర రెడ్డి మాట్లాడుతూ ఇంటర్ విద్య విద్యార్థులకు కీలకమని మీ భవిష్యత్తుకు మార్గాలు చేసుకోవడానికి దోహదపడుతుంద న్నారు. ప్రతి విద్యార్థి బాగా చదివి మంచి మార్కులు సాధించి అటు కళాశాలకు ఇటు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకుని రావాలన్నారు. కెవి సుబ్బారెడ్డి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ ఇంటర్‌లో ప్రతి విద్యార్థి రాణించాలని వారి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకుని రావాలని సూచించారు. విద్యార్థిని, విద్యార్థులతో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. కెవిఎస్ఆర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఓబన్న, భూమా శ్రీనివాసరెడ్డి, అధ్యాపకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయులతో సమీక్ష సమావేశం

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులతో మండల అధికారులు శుక్రవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈనెల 14వ తేదీన జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగాఎంపీడీవో సుబ్బరాజు, మండల విద్యాధికారి జిలాని భాష, కొలిమిగుండ్ల,పేరు సోమల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు రాజకుమార్, వినయ్ లు ప్రధానోపాధ్యాయులు ఆరోగ్య సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించారు. ఈనెల 14న మధ్యాహ్నం భోజనం చేసిన తర్వాత1-19 సంవత్సరాలలోపు పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు మింగించాలన్నారు.ఆయా పాఠ శాల విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు అందజేయాలన్నారు. పిల్లలకు పరిశుభ్రత పై అవగాహన పెంచాల న్నారు.సమావేశంలో మండలంలోని 70ప్రాథమిక ప్రాథమిక ఉన్నత ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, 10 ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సచివాలయ విలేజ్ హెల్త్ సెక్రటరీ లకు మందులను పంపిణీ చేశారు.

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 11, మార్చి 2023

వెలవెల బోయిన టీడీపీ కార్యాలయ ప్రారంభోత్సవం

విశాలాంధ్ర - హొళగుంద : హొళగుందలో నూతన టీడీపీ కార్యాలయ ప్రారంభోత్సవం వెలవెల పోయింది. శుక్రవారం కార్యాలయ ప్రారంభోత్సవాన్ని ఆలూరు నియోజకవర్గం టీడీపీ ఇన్చార్జ్ కోట్ల సుజాతమ్మ ప్రారంభించారు. కార్యాలయం ప్రారంభోత్సవంలో ఉన్న కొద్దిపాటి కార్యకర్తలు నాయకులు కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ముగించారు. రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీ నిర్మాణాత్మక వ్యవహ రిస్తున్నప్పటికీ మండలంలో టీడీపీ ఎన్నికల ప్రచారంలో వెనకబడి పోయిందని ప్రజలు చర్చించుకుంటున్నారు. ప్రారంభోత్సవంలో తమ అనుకూలమైన మీడియా మిత్రులకు సమాచారం అందించి మిగిలిన వారికి ఎలాంటి సమాచారం అందించలేకపోయారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం కోసం టీడీపీ నాయకులు అడపా దడపా ప్రచారం చేపట్టి చెయ్యి దులుపుకుంటున్నారు. పాలకపక్షానికి గట్టి పోటీనిచ్చి నిరసనలు చేసి ప్రజల పక్షాన నిలబడాల్సిన టిడిపి మండలంలో ఉసురు మంటుంది. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ముఖ్యమైన నాయకులు పాల్గొని అభ్యర్థుల గెలుపు కోసం ప్రచారం చేస్తున్నారు. మండల టీడీపీ పదవి ఎవ్వరికీ కట్టకపోవడంతో మండలంలో చుక్కని లేని నావల్ల ఉన్నదని ప్రజలు పేర్కొన్నారు. మండలంలో టీడీపీ బలంగా ఉన్నప్పటికి ప్రజల్లో నమ్మకం కలిగించడంలో నాయకులు విఫలం చెందారని చెప్పవచ్చు.

బస్టాండ్‌లో మౌలిక వసతులు కల్పిస్తాం

విశాలాంధ్ర - కోసిగి : గ్రామంలో ఉన్న ఆర్టీసీ బస్టాండ్ లో అన్ని మౌలిక వసతులు కల్పిస్తామని డిప్యూటీ సిటిఎం వెంకటరమణ,డిప్యూటీ.ఈఈ వెంకటేష్, ఆదోని డిపో మేనేజర్ రఫీక్‌లు అన్నారు. శుక్రవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఆర్టీసీ బస్టాండ్ లో త్రాగడానికి నీరు, కుర్చీలు, విద్యుత్ లైట్లు వేయాలని మరియు ఇష్టానుసారంగా ఆపుతున్న ప్రైవేటు వాహనాలపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులు అందడంతో తనిఖీకి రావడం జరిగిందన్నారు. ఎస్‌టిఐ రాఘవేంద్ర, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యోగుల బకాయిలను చెల్లించండి

విశాలాంధ్ర - చిప్పగిరి : ఉద్యోగస్తుల బకాయిలను వెంటనే చెల్లించాలంటే నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం మండల కేంద్రమైన చిప్పగిరి తహశీల్దార్ కార్యాలయం ముందు ప్రభుత్వ ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు మధ్యాహ్న విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమాన్ని మండల తహ శీల్దార్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. రెవెన్యూ ఉద్యోగస్తుల పెండింగ్ లో ఉన్న బకాయిలు తక్షణమే చెల్లించాలని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ మధుసూదన్ స్వామి, జూనియర్ అసిస్టెంట్ నాగరాజు, రెవెన్యూ కార్యదర్శి మల్లికార్జున, కిష్టప్ప, ఈరన్న, తిమ్మప్ప, పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

క్రీడా పోటీలను విజయవంతం చేద్దాం

విశాలాంధ్ర - కర్నూల్ సిటీ : స్పోర్ట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఈనెల 11శనివారం విద్యుత్ సర్కిల్‌లో జరగనున్న విద్యుత్ ఉద్యోగుల క్రీడా పోటీలను విజయవంతం చేద్దామని స్పోర్ట్స్ కౌన్సిల్ ప్రెసిడెంట్ ఉమాపతి తెలిపారు. శుక్రవారం స్థానిక విద్యుత్ సర్కిల్ భవన్లో ఆయన విలేకరులతో మాట్లాడారు. నిత్యం పని ఒత్తిడికి గురవుతున్న ఉద్యోగులకు కాస్త ఉపశమనం కల్పించేందుకు క్రీడా పోటీలను ఏర్పాటు చేశామన్నారు. 11ఏళ్ల తర్వాత సర్కిల్ పరిధిలో క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. బాల్ బ్యాట్మింటన్, వాలీబాల్,సెటిల్, టెన్నిస్, కారమ్స్,చాలెంజిత్రో, రన్నింగ్, డిస్క్ త్రో, షాట్ పుట్, కబడ్డీ తదితర క్రీడల్లో పోటీలు ఉంటాయ న్నారు. అదే రోజు సాయంత్రం ఐదు గంటలకు పాటలు, క్లాసికల్ డాన్స్, స్కిట్స్ తదితర విభాగాల్లో పోటీలు ఉంటాయన్నారు. 12వ తేదిన ఆయా క్రీడల్లో గెలుపొందిన విజేతలకు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు.

ఇంటర్ పరీక్షలు రాయాలంటే " క్యూ" వెళ్లాల్సిందే

విశాలాంధ్ర - చిప్పగిరి : కళాశాల విద్యార్థులు ఇంటర్ పరీక్షలు రాయాలంటే కళాశాల నుండి చిప్పగిరి పోలీస్ స్టేషన్ దాకా విద్యార్థులే బాక్సులను తీసుకొని వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడింది. శుక్రవారం మండల కేంద్రమైన చిప్పగిరిలోనే జూనియర్ కళాశాల విద్యార్థుల చేత ప్రశ్న పత్రాలను దాచేందుకు కళాశాల నుండి చిప్పగిరి పోలీస్ స్టేషన్ కు విద్యార్థులు చేతనే బాక్సులను తీసుకొని వెళ్లడం పై పలువురు కళాశాలకు పంపేది చదువుకోడానికా లేక బాక్సులను ఎత్తుకొని వెళ్లడానికాని వాపోయారు. అటెండర్లు చేయాల్సిన పనులను కళాశాల ప్రిన్సిపల్ విద్యార్థుల చేత చేయించడం ఎంతవరకు సమంజసమన్నారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా ఉన్నతాధికారులు దృష్టి సారించి ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

నులి పురుగుల నివారణ మందుల పంపిణీ

విశాలాంధ్ర - గూడూరు : నేషనల్ డీవార్మింగ్ డేను పురస్కరించుకొని గూడూరు పట్టణంలోని ప్రభుత్వ వైద్య కేంద్రం నుండి మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు మరియు ఎంఈఓ సునీలమ్మకు నులి పురుగుల నివారణ మాత్రలను అందజేశారు. నులిపురుగుల నివారణకై తీసుకోవలసిన జాగ్రత్తలు వ్యాధి లక్షణాలు గురించి వైద్య సిబ్బంది వివరించారు. ఈనెల 14వ తేదీన పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలను అందజేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు నాగప్రసాద్ అబిక్ అలీ,హెల్త్ ఎడ్యుకేటర్ కృష్ణారెడ్డి, సూపర్వైజర్ రాఘవయ్య, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పశువులకు వైద్య చికిత్స

విశాలాంధ్ర - హొళగుంద : మండలంలోని మారల మడికిలో శుక్రవారం పశువులకు గాలి కుంటి వ్యాధి టీకాలు వేసినట్లు వెటర్నరీ అసిస్టెంట్ జిలాని భాష తెలిపారు. దాదాపు 150పశువులకు వైద్య చికిత్స అందించామన్నారు. గాలికుంటు వ్యాధి సోకకుండా ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేసిన మందులను పశువులకు టీకాలు వేశామన్నారు. పశువులకు ఎలాంటి రోగాలు రావని ఆయన పశువుల యజమానులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటే చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకుడు రమేష్ గోపాలమిత్ర ఈశ్వర్ రైతులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

శనగ కోనుగోలు కేంద్రం ఏర్పాటు

విశాలాంధ్ర - దేవనకొండ : మండల పరిధిలోని కుంకనూరులో రైతుభరోస కేంద్రం నందు శనగ పంట కోనుగొలు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది.రైతులు తమ ఉత్పత్తిని ఆర్‌బికె నందు అముకోవచ్చని ఎడిఎ మోహన్ విజయకుమార్,ఎఓ సురేష్ బాబులు అన్నారు. ఆనంతరం దేవనకొండ ఎమ్పీడిఓ కార్యాలయంలో వ్యవసాయ సలహా మండలి సమావేశం చైర్మన్ సిద్దం హంపిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో రబీ సీజన్లో వేరుశనగ, మిరప, శనగ రైతుల పంట నమోదు ఈకెవైసి వందశాతం నమోదు చేసుకోవడం జరిగిందన్నారు. వ్యవసాయ పనిముట్లను టార్పలిన్లు, తైవాన్ పంపులు, ఆయిల్ మోటర్లు, ఇతర పనిముట్లు గ్రూపుగా కాకుండా వ్యక్తిగతంగా ఇవ్వాలని సలహామండల సభ్యులు కోరారు. వచ్చె ఖరీఫ్ సీజన్ కు వేరుశనగ, కంది విత్తనాలను కోరత లేకుండా చుడాలని సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఈఓలు యోగేంద్ర, రంగస్వామి, జయరామ్, బోర్డ్ సభ్యులు ఆకుల మల్లికార్జున, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

అధికార పార్టీ అహంకారాన్ని దెబ్బ తీయండి

- వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థులను ఓడించండి
- ఐదు పార్టీల పొత్తుతో అపూర్వ కలయిక
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ

విశాలాంధ్ర - కోడుమూరు : ఈనెల 13న జరగబోయే ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో అధికార పార్టీ అయిన వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థులను ఓడించాలని,అధికార పార్టీ అహంకారం దెబ్బతీయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ పిలుపునిచ్చారు. సీపీఐ, సీపీఎం,టీడీపీ, కాంగ్రెస్ ,జనసేనల పొత్తుతో 5పార్టీల అపూర్వ కలయిక అని ఆయన అభివర్ణిం చారు. శుక్రవారం కర్నూలు జిల్లా కోడుమూరు పట్టణంలోని ఏఐటీయుసి కార్యాలయంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి.కృష్ణ అధ్యక్షతన జరిగిన ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపై జరిగిన సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న కె.రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో అధికార దాహంతో వైయస్ జగన్మోహన్‌రెడ్డి పరిపాలన కొనసాగిస్తున్నాడని, అధికారంలో తానే ఉండాలని దౌర్జన్యాలు, బెదిరింపులు చేస్తూ ఇతర పార్టీల వాళ్ళని వారి అభ్యర్థులకు పోటీగా నామినేషన్లు వేయకుండ ఇబ్బందులకు గురి చేశాడన్నారు. గతంలో ఇదే జగన్మోహన్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా శాసనమండలి రద్దు పరచాలని పార్లమెంటుకు తెలియజేశారని గుర్తు చేశారు. వామపక్ష పార్టీలతో టిడిపి,కాంగ్రెస్ జనసేన పార్టీలు పొత్తు కలుపుకొని ఉపాధ్యాయ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డికి ఇతర పార్టీలు టిడిపి, కాంగ్రెస్,జనసేన ఒకటవ ఓటు వేయాలని పట్టభద్రులు అభ్యర్థికి వామపక్షాలు,పిడిఎఫ్ తరపున పోటీ చేస్తున్న పోతుల నాగరాజుకి ఒకటవ ఓటు,అలాగే భూమా రాంభూపాల్ రెడ్డి కి రెండవ ఓటు వేసే విధంగా పొత్తులు కుదుర్చుకోవడం జరిగిందన్నారు. గెలుపు కోసం పట్టభద్రులు, ఉపాధ్యాయులు, వామపక్ష పార్టీలు,టిడిపి, కాంగ్రెస్,జనసేన పార్టీలతో పాటు ఎస్టియు,యుటిఎఫ్,ఏఎస్ఎఫ్,ఎస్ఎఫ్ఐ ఇతర ప్రజాసంఘాలకు నాయకత్వం వహించిన మీరంతా కృషిచేసి ఉపాధ్యాయ పట్టభద్రుల కోసం పనిచేసే అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య, ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్. లెనిన్‌బాబు,ఎస్టియు రాష్ట్ర కార్యదర్శి తిమ్మన్న,టిడిపి నాయకులు, కె.హేమాద్రిరెడ్డి, కెఈ రాంబాబు, కెఈ మల్లికార్జునగౌడ్, మధు సూదనరెడ్డి, వేణుగోపాల్ రెడ్డి,సిపిఐ నాయకులు బి రాజు,ఏ రాముడు, ఆటో మధు, సిపిఎం నాయకులు గఫూర్, కె.రాజు,బి వీరన్న,కరీం ఏఐఎస్ఎఫ్ నాయకులు రంగస్వామి,దేవేంద్రగౌడ్, పాల్గొన్నారు.

విశాలాంధ్ర - పత్తికొండ : వైకాపా పాలనలో ప్రజాస్వామ్యానికి పెను ప్రమాదం ఏర్పడిందని, ప్రజాస్వా మ్యాన్ని కాపాడుకునేందుకు ఈనెల 13న జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికలలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి బుద్ధి చెబుదామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ పిలుపునిచ్చారు. శుక్రవారం కర్నూలు జిల్లా పత్తికొండలో కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపంలో పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ ఏర్పాటుచేసిన ఆత్మీయ సమావేశానికి రామకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాసనమండలిని రద్దు చేస్తానన్న జగన్మోహన్‌రెడ్డికి, ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు అడిగే హక్కు లేదన్నారు. జగన్ మోహన్ రెడ్డి అధికారాన్ని అడ్డం పెట్టుకొని నియంతలా వ్యవహరిస్తూ, ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటర్లను మభ్యపెడుతూ తనకు సంబంధించిన అభ్యర్థులను ఎలాగైనా గెలిపించుకోవాల ని ఆరాటపడుతున్నారని, విజ్ఞులైన ఉపాధ్యాయులు, మేధావులు, విద్యావంతులు తమ ఓటు ద్వారా ప్రభుత్వానికి గట్టిగా బుద్ధి చెప్పాలని విజ్ఞప్తి చేశారు. సిపిఐ మండల కార్యదర్శి డి.రాజా సాహెబ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామచంద్రయ్య, జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య, ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లెనిన్ బాబు, ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర కార్యదర్శి ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కారుమంచి, టిడిపినాయకులు సాంబశివారెడ్డి, తిరుపాల్, ధనుంజయయాదవ్, సీపీఐ, సీపీఎం ప్రజా సంఘాల నాయకులు, పాల్గొన్నారు.

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు టౌన్ : అధికార మదంతో విర్ర వీగుతున్న ముఖ్యమంత్రి జగన్‌కు ఎమ్మెల్సీ ఎన్నికల ద్వారా తగిన గుణపాఠం చెప్పాలని సీపీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, టీడీపీ నియోజక వర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం బీవీ స్వగృహంలో విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 13న జరిగే పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో టీడీపీ, సీపీఐ బలపరిచిన అభ్యర్థులు భూమిరెడ్డి రామభూపాల్ రెడ్డిని, పోతుల నాగరాజులకు 1,2 ప్రాధాన్యత ఓటును వేసి వేయించాలని, అలాగే టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేయుతున్న కత్తి నరసింహారెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటును వేసి, వేయించి జగన్‌కు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. జగన్ పాలనలో ఏ ఒక్కరు సంతోషంగా లేరన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య, సీపీఐ పట్టణ కార్యదర్శి రంగన్న, పంపన్నగౌడ్, ఏఐఎస్ఎఫ్ విజేంద్ర, పాల్గొన్నారు.

విశాలాంధ్ర - పత్తికొండ : పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో నిలిచిన పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులు కత్తి నరసింహారెడ్డి, పోతుల నాగరాజులను గెలిపించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.రామచంద్రయ్య కోరారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల తో పాటు, పలు విద్యాసంస్థలలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సీపీఐ మండల కార్యదర్శి డి.రాజా సాహెబ్, పట్టణ కార్యదర్శి రామాంజనే యులు, ఏ ఐ వై ఎఫ్ జిల్లా కార్యదర్శి కారుమంచి, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు గురుదాస్, సీపీఐ జిల్లా సమితి సభ్యులు కారన్న, తిమ్మయ్య, కృష్ణయ్య, ప్రజా సంఘాల నాయకులు పెద్ద ఈరన్న, నెట్టికంటయ్య, విష్ణు, మాదన్న, జొహరాపురం కాశి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : ఉపాధ్యాయుల,నిరుద్యోగుల హక్కుల పరిష్కారం కోసం కృషి చేసే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజులను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని సీపీఐ మండల కార్యదర్శి బసాపురం గోపాల్ తెలిపారు. శుక్రవారం 104బసాపురంలో ప్రభుత్వ పాఠశాల, పట్టభద్రుల ఓట్లు కలిగిన గడపకు వెళ్లే బ్యాలెట్ పేపర్లు పంపిణీ చేస్తూ ప్రచారాన్ని నిర్వహించారు. బసాపురం గోపాల్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల మొదటి ప్రధాన ఓటు కత్తి నరసింహారెడ్డి పట్టభద్రుల మొదటి ప్రధాన ఓటు పోతుల నాగరాజు లకు వేసి,వేయించి గెలిపించాలని కోరారు. కార్యదర్శి అంజిత్ గౌడ్, డిహెచ్పిఎస్ కరెంటు ఈరన్న, గ్రామ నాయకులు,ప్రజాసంఘాలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - హొళగుంద : అసెంబ్లీలో ప్రజా గొంతుల నాయకులను గెలిపించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి సభ్యులు శ్రీరంగా ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి సతీష్ కుమార్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం మండలంలో ప్రచారం చేస్తూ పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డి పట్టభద్రుల అభ్యర్థి పోతుల నాగరాజును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎమ్మెల్సీ పీడీఎఫ్ అభ్యర్థులను గెలిపిస్తే ప్రజా సమస్యలు తీరుస్తారని అన్నారు.మండలంలో ఇంటింటా ప్రచారం చేసి పట్టా భద్రులు ఉపాధ్యాయులను కలుసుకొని మొదటి ప్రాధాన్యత ఓటును వేసి వేయించి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మేధావులు ఉండే పెద్దల సభను రద్దు చేయాలని తీర్మానం చేసిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి ఓటు అడిగే హక్కు లేదని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి రామన్న విమర్శించారు. శుక్రవారం మండల పరిధిలోని కంబదహాల్, బసలదొడ్డి, పెద్దకడబూరు తదితర గ్రామాల్లో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తిక్కన్న, డివైఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు నాగిరెడ్డి, దాసు, రైతు సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు పరమేష్, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు వెంకటేష్ లతో కలిసి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజులను గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఉద్యోగులు, నిరుద్యోగులు ఐక్యంగా అధికార పార్టీని ఓడించి పీడీఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

విశాలాంధ్ర - దేవనకొండ రూరల్ : మండలంలోని కరివేముల, జిల్లేడుబుడకల, కప్పట్రాళ్ల, మాచాపురం, పి.కోటకొండ, గుండ్లకొండ, గ్రామాల్లో టీచర్, గ్రాడ్యుయేట్ ఓటర్లను కలుసుకొని పీడీఎఫ్ మద్దతుతో పోటీ చేస్తూ 198 సంఘాల మద్దతుతో పోటీ చేసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డి, పోతుల నాగరాజు లకు ఓటు వేయాలని కోరారు.వ్యకాస జిల్లా అధ్యక్షుడు బి.వీరశేఖర్,సీపీఐ మండల ప్రధాన కార్యదర్శి ఎమ్.నరసరావు, ప్రజాసంఘాల మండల నాయకులు యూసుఫ్, అశోక్,సూరి నెట్టేకల్, రవి, శ్రీనివాసులు, వీరన్న,బజారి, పరమేష్,పాండు, కెపి.రాముడు, వీరేంద్రలు కలిసి తిరిగారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీని గెలిపించండి

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డిని గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి, కర్నూలు టిడిపి ఇంచార్జి టిజి భరత్ ఓటర్లను కోరారు. నగరంలోని బిక్యాంపు పార్కులో ఉదయం టీడీపీ నేతలు ప్రచారం నిర్వహించారు. ఓటర్లను కలిసి టీడీపీ అభ్యర్థికి ఓటు వేయాలని కోరారు. రాష్ట్రంలో ప్రస్తుతం పరిస్థితులు ఎలా ఉన్నాయో పట్టభద్రులు ఆలోచించాలని సూచించారు. 2024 ఎన్నికల్లో రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి వస్తేనే రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందన్నారు. ఇప్పుడు జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ గెలవాల్సిన అవసరం ఉందన్నారు. విద్యావంతులు ఆలోచించి ఓటు వేయాలని కోరారు. చంద్రబాబు అధికారంలో ఉంటేనే రాష్ట్రంలో పరిశ్రమలు వచ్చి అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు పెరుగు పురుషోత్తం రెడ్డి, సోమిశెట్టి నవీన్, పార్వతమ్మ, రవి, శ్రీధర్, ప్రభాకర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం నగరంలోని భాష్యం స్కూల్, నర్సింగ్ కాలేజీ, కె.ఎస్.ఆర్ స్కూల్లో ప్రచారం నిర్వహించారు.

ఉపాధ్యాయులు పాఠాలతో పాటు గుణపాఠాలు నేర్పగలరు

విశాలాంధ్ర - ఆదోని : సీఎం జగన్ అధికారం అడ్డం పెట్టుకోని ఉపాధ్యాయులు గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో జోక్యం చేసుకోవడం సిగ్గుచేటని ఇప్పటి వరకు ఈ ఎన్నికల్లో జోక్యం చేసుకున్న సీఎం లేరన్నారు. శుక్రవారం ఆదోని పట్టణంలోని స్థానిక కెజిఎన్ ఫంక్షన్ హాలులో ఉపాధ్యాయల సంఘాల ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనానానికి హాజరై మాట్లాడారు. ఉపాధ్యాయులు పాఠాలతో పాటు గుణపాఠాలు కూడా నేర్పగలరని ఆయన హెచ్చరించారు.సీపీఐ జిల్లా కార్యదర్శి బి. గిడ్డయ్య, ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్. లెనిన్‌బాబు, ఎస్ఎఫ్ జాతీయ కార్యదర్శి రంగన్న, ఏఐఎస్ఎఫ్, షాబిర్ బాషా, సీపీఎం రాధాకృష్ణ, వెంకటేశ్వర్లు, లక్ష్మన్న, యూటీఎఫ్ సీనియర్ నాయకుడు క్రిష్ణమూర్తి, ఎస్టీయూ జిల్లా కార్యదర్శి నాగేంద్రప్ప, ఎస్టీయూ రాష్ట్ర నాయకులు నాగరాజు, నరసింహులు, సీపీఐ నాయకులు, అజయ్‌బాబు,బసాపురం గోపాల్, వీరేష్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రం పరిశీలన

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మార్చి 13న జరిగే పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని శుక్రవారం తహశీల్దార్ వీరేంద్ర గౌడ్ పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ పెద్దకడబూరు మండలంలో పట్టభద్రులు మొత్తం 584మంది, ఉపాధ్యా యులు 8మంది తమ ఓటు హక్కును వినియోగించు కోనున్నట్లు తెలిపారు. ఇందుకోసం పట్టభద్రులు, ఉపాధ్యాయుల కోసం వేర్వేరుగా పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశామన్నారు. పోలింగ్ ఉదయం 8గంటల నుండి సాయంత్రం 4గంటలకు జరుగుతుందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోసం పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్‌మహేష్, ఎమ్మార్ఐమహేష్ పాల్గొన్నారు.

సచివాలయం ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర - వెల్దుర్తి : మండల పరిధిలోని బొమ్మిరెడ్డి పల్లె గ్రామ సచివాలయాన్ని శుక్రవారం ఎంపీడీవో శ్రీనివాసులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బంది వాలంటరీలు హాజరు గ్రామ సచివాలయ రిజిస్టర్లు తనిఖీ చేశారు. వాలంటీర్లకు సంబంధించిన వివిధ పథకాలకు సంబంధించిన సర్వే పట్టీ అప్పుడు 100% పూర్తి చేయాలని వంద శాతం బయోమెట్రిక్ నమోదు చేయాలన్నారు.మధ్యాహ్నం మూడు గంటల నుండి 5గంటల వరకు స్పందన కార్యక్రమం నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సచివాల సిబ్బంది వాలంటరీలు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

శ్రీశైలంకు పాదయాత్ర

విశాలాంధ్ర - హొళగుంద : బళ్లారి జిల్లాలోని కురుగోడు తాలూకా పరిధిలో ఉన్న బాదనహట్టి కరి బసవేశ్వర స్వామి ఆధ్వర్యంలో సిరిగేరి,గుండిగనూరు, వాదనహట్టి తదితర గ్రామాల నుండి దాదాపు 3,000మంది భక్తులు శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి దర్శనం కోసం కర్ణాటక భక్తులు పాదయాత్ర చేపట్టారు.హొళగుంద గౌసిద్దేశ్వర స్వామి రైస్ మిల్ ఆవరణం మరియు సుంకులమ్మ దేవి ఆలయంలో కర్ణాటక భక్తులకు ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. కర్ణాటక రాష్ట్రం నుండి 3000 మంది భక్తులు పాదయాత్ర చేపట్టామని ఈ నెల 17న శ్రీశైలం చేరుకొని మల్లికార్జున స్వామి దర్శనం పొందుతామని భక్తులు బసవ పంపాపతి మంజునాథ్ పరశురాం అన్నారు. ప్రస్తుతం చేపట్టే పాదయాత్ర 31వ సంవత్సరంగా కొనసాగుతుందని అన్నారు .దారి పొడవున వెళ్లే కర్ణాటక భక్తులకు నిర్వాహకులు మజ్జిగ ప్యాకెట్లు నీళ్ల నీళ్ల ప్యాకెట్లు అందించి దైవభక్తి చాటారు. కర్ణాటక భక్తులతో ఆలయాలు కిటకిటలాడాయి మండుటెండను లెక్కచేయకుండా కర్ణాటక భక్తులు పాదయాత్ర చేశారు భజనలు పాడుతూ ఓం నమశివాయ మంత్రాన్ని జపిస్తూ పాదయాత్ర కొనసాగించారు.

జాతీయస్థాయి పోటీలకు ఎన్నిక

విశాలాంధ్ర - కోసిగి : మండల పరిధిలోని పల్లెపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న బెళగల్.రాజేశ్వరి అనే విద్యార్థిని రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలలో ప్రథమ స్థానంలో నిలచి విజయం సాధించింది. జట్టుకు రాజేశ్వరి కెప్టన్ గా ఉండి తన జట్టును విజయపథంలో నడిపించటం విశేషమని ప్రదానోపాధ్యాయుడు సుధాకర్ బాబుఅన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూక్వార్టర్ ఫైనల్లో గుంటూరు,సెమీఫైనల్లో విజయనగరం, ఫైనల్లో ప్రకాశం జిల్లాల జట్లను చిత్తుగా ఓడించి జాతీయ స్థాయికి ఎన్నిక కావటం హర్షించదగ్గ విషయమన్నారు.మారు మూల పల్లెనుండి జాతీయ స్థాయికి తమ పాఠశాల విద్యార్థిని ఎంపిక కావటం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. పాఠశాల వ్యాయమ ఉపాధ్యాయుడు గంగాధర్ యొక్క విశేశ కృషిని కొనియాడారు.అదే విదంగా ఇంకా కృషి చేసి అంతర్జాతీయ స్థాయికి ఎదగాలన్న ఆశాభావాన్ని వ్యక్తపరచారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని తల్లిదండ్రులు శాంతమ్మ,హనుమంతులు, ఉపాధ్యాయులు ఈరన్న,శిరోమణి, యశోద, విజయ్ కుమార్, సురేంద్ర,భాస్కర్, సోము,చిన్న హనుమంతు,చంద్రశేఖర్, మహేష్,శేఖర్, కృష్ణవేణి, మీనాక్షి, లావణ్య, శేఖర్ గ్రామ ప్రజలు ఎంపికైన విద్యార్థిని అభినందించారు.